Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
11వ వార్షికోత్సవం ★ 2016 - 2026 ★
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఆదివారం 20/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# హెచ్-1బీ వీసాలపై ట్రంప్ నిఘా



**⏭ లక్ష డాలర్ల ఫీజు**

**మరో ఏడాది పొడిగింపు**

**టీ మీడియా,సెప్టెంబర్19, ఢిల్లీ బ్యూరో :**

హెచ్–1బీ వీసాలు దుర్వినియోగమవుతున్నట్లు ఆరోపిస్తున్న ట్రంప్ సర్కార్ కట్టడి చేసే చర్యలు ప్రారంభించింది. ముఖ్యంగా అమెరికా ఉద్యోగులను తొలగిస్తూ అదే సమయంలో హెచ్?–1బీ ఉద్యోగులను నియమించుకునే సంస్థలపై నిఘా పెంచాలని నిర్ణయించింది. ఇందుకోసం విదేశాంగ, కార్మిక, హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖలకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. అదే సమయంలో కొన్ని హెచ్–1బీ వీసా దరఖాస్తులకు విధించిన 1 లక్ష డాలర్ల ఫీజును మరో ఏడాది పొడిగించింది. ఈ మేరకు ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. నైపుణ్యం కలిగిన అమెరికా ఉద్యోగుల స్థానాలను తక్కువ వేతనాలకు పనిచేసే విదేశీకార్మికులతో భర్తీ చేస్తున్నారని ట్రంప్ మండిపడ్డారు. కొన్నికంపెనీలు, థర్డ్–పార్టీ సంస్థలు, అవుట్ సోర్సింగ్ కంపెనీలు హెచ్?–1బీ వీసాలను దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించారు. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్? ప్రకారం, హెచ్?–1బీ వీసా కోసం దరఖాస్తు చేసే సంస్థ గత ఏడాదిలో అమెరికాలోని అదే తరహా ఉద్యోగులను తొలగించిందా? భవిష్యత్తులో అలాంటి ఉద్యోగాలపై లేఆఫ్‌లు చేయాలని భావిస్తోందా? అనే అంశాలను అధికారులు పరిశీలించనున్నారు. సంబంధిత ఉద్యోగుల స్థానంలో హెచ్?–1బీ వీసాల ద్వారా విదేశీ సిబ్బందిని తీసుకునే ప్రయత్నం జరుగుతోందా? అన్నదానిపైనా దృష్టి పెట్టనున్నారు. ఇప్పటివరకు హెచ్?–1బీ దరఖాస్తుల పరిశీలన ప్రధానంగా వీసా నిబంధనలు, ఉద్యోగ స్వభావం, వేతనాలు తదితర అంశాల చుట్టూ సాగేది. ఇకపై సంస్థలో జరుగుతున్న ఉద్యోగాల కోతలు కూడా పరిశీలనలోకి రానున్నాయి.

**ఆరు విభాగాలతో సమన్వయం**

హెచ్?–1బీ కార్యక్రమం పర్యవేక్షణలో మరింత సమన్వయం తీసుకురావాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. విదేశాంగ, కార్మిక, హోంల్యాండ్ సెక్యూరిటీ, వాణిజ్య, విద్యాశాఖలు, స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌తో కలిసి సమాచారాన్ని సేకరించనున్నాయి. వేతనాలు, పరిశ్రమల పరిస్థితులు, ఉద్యోగాల ప్రత్యేకత, ఉపాధి వివరాలు తదితర సమాచారాన్ని ఉపయోగించి హెచ్?–1బీ దరఖాస్తులను మరింత సమగ్రంగా పరిశీలించనున్నారు. గతంలో సమర్పించిన లేబర్ కండిషన్ అప్లికేషన్లను కూడా సమీక్షించాలని కార్మిక శాఖను ఆదేశించారు.

**లక్ష డాలర్ల ఫీజు కొనసాగింపు**

ఇదే సమయంలో కొన్ని హెచ్?–1బీ దరఖాస్తులకు విధించిన 1 లక్ష డాలర్ల అదనపు చెల్లింపు నిబంధనను ట్రంప్ ప్రభుత్వం మరో 12 నెలలు పొడిగించింది. 2025 సెప్టెంబర్ 19న తొలిసారి ఈ నిబంధనను తీసుకొచ్చారు. తాజా ప్రొక్లమేషన్ ప్రకారం 2026 సెప్టెంబర్ 21 నుంచి ఈ పరిమితి అమల్లోకి వచ్చి 2027 సెప్టెంబర్ 21 వరకు కొనసాగనుంది. అమెరికా వెలుపల ఉన్న హెచ్?–1బీ అభ్యర్థుల విషయంలో సంబంధిత పిటిషన్‌కు 1 లక్ష డాలర్ల చెల్లింపు లేకపోతే ప్రవేశ పరిమితి వర్తిస్తుంది. అయితే జాతీయ ప్రయోజనం దృష్ట్యా కొన్ని మినహాయింపులకు అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై రెండు వేర్వేరు ఫెడరల్ కోర్టుల్లో విచారణ కొనసాగుతోంది. అయితే, ఇప్పటికే అమెరికాలో స్టూడెంట్ వీసాలపై ఉన్న విదేశీయులకు, అలాగే ప్రస్తుత వీసాల పునరుద్ధరణలకు ఈ లక్ష డాలర్ల ఫీజు నిబంధన వర్తించదు. (మిగతా 3లో)

# రాష్ట్రపతి ఏడీసీగా మేజర్ నవ్య షెకావత్



**⏭ తొలి మహిళా ఆర్మీ అధికారిగా రికార్డు**

**టీ మీడియా,సెప్టెంబర్19, ఢిల్లీ బ్యూరో :**

రాజస్థాన్‌కు ప్రాంతానికి చెందిన మేజర్ నవ్య షెకావత్ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. సికార్ జిల్లాలోని కెర్పురా గ్రామానికి చెందిన మేజర్ నవ్య రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఏడీసీగా నియామకమయ్యారు. దీంతో ఈ ఘనత సాధించిన మొదటి ఆర్మీ మహిళా అధికారిగా రికార్డు సృష్టించారు. దేశంలో రాష్ట్రపతికి ఏడీసీగా నియమితులైన రెండో మహిళా అధికారిగా నిలిచారు. 2025లో ఇండియన్ నేవీకి చెందిన లెఫ్టినెంట్ కమాండర్ యశస్వి సోలంకి ఈ పదవిని చేపట్టిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు ఆర్మీ నుంచి నవ్య షెకావత్ ఆ గౌరవాన్ని దక్కించుకున్నారు. జులై 2026లో ఈ నియామకం జరగ్గా, ప్రస్తుతం ఆమె రాష్ట్రపతి భవన్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**మూడు తరాలు సైన్యంలోనే**

మేజర్ నవ్య షెకావత్‌ది పూర్తిగా సైనిక కుటుంబం. సికార్ జిల్లాలోని కేర్పురా అనే చిన్న గ్రామానికి చెందిన నవ్య కుటుంబం మూడు తరాల వారు సైన్యంలో పనిచేశారు. ఆమె తాత భన్వర్ సింగ్ షెకావత్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో వింగ్ కమాండర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆమె తండ్రి గ్రూప్ కెప్టెన్ కరణ్ సింగ్ షెకావత్ ప్రస్తుతం ఎయిర్‌ఫోర్స్‌లోనే ఉన్నత హోదాలో సేవలు అందిస్తున్నారు. మూడో తరమైన నవ్య ప్రస్తుతం ఆర్మీలో మేజర్‌గా పనిచేస్తున్నారు.

**సీడీఎస్ పరీక్ష ద్వారా సైన్యంలోకి ప్రవేశం**

నవ్య తన స్కూలు, కాలేజీ చదువులు పూర్తి చేసిన తర్వాత సైన్యంలో సేవలందించాలని అనుకున్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహించే కఠినమైన యూపీఎస్సీ 'సీడీఎస్' పరీక్షను రాశారు. తొలి ప్రయత్నంలోనే ఆ పరీక్షలో మంచి మార్కులు సాధించారు. ఆ తర్వాత చెన్నైలోని ప్రతిష్ఠాత్మక 'ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ'లో శిక్షణ తీసుకున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత 2021వ సంవత్సరంలో ఆమెకు భారతీయ సైన్యంలోని 'ఆర్మీ సర్వీస్ కార్ప్స్' విభాగంలో అధికారిగా అవకాశం లభించింది. ఈ విభాగం సైన్యానికి కావాల్సిన ఆహారం, వస్తువులు, రవాణా, ఇతర ముఖ్యమైన సహాయాలను అందిస్తుంది. ఈ శాఖలో అంకితభావంతో పనిచేస్తూ కేవలం ఐదేళ్లలోనే మేజర్ స్థాయికి ఎదిగారు. ఇప్పుడు నేరుగా రాష్ట్రపతి భవన్ వరకు వెళ్లి దేశం దృష్టిని ఆకర్షించారు.

**రాష్ట్రపతి ఏడీసీ అంటే ఏమిటి? ఆ పోస్టు ఎందుకంత ప్రత్యేకం?**

చాలామందికి ఏడీసీ అంటే ఏమిటో తెలియదు. రాష్ట్రపతి అధికారికంగా పాల్గొనే పర్యటనలు, సమావేశాలు, పరేడ్‌లు, ముఖ్యమైన కార్యక్రమాల్లో రాష్ట్రపతికి సహాయకులుగా ఉండే ప్రత్యేక సైనిక అధికారులనే 'ఏడీసీ' అంటారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా చూసుకోవడం వీరి ప్రధాన బాధ్యత. విదేశీ అతిథులు వచ్చినప్పుడు వారికి మర్యాదలు చేయడం, ప్రొటోకాల్ అమలు చేస్తారు. సాధారణంగా రాష్ట్రపతికి సహాయకులుగా ఐదుగురు ఏడీసీలు ఉంటారు. వీరిలో ముగ్గురు ఆర్మీ నుంచి, ఒకరు నేవీ నుంచి, మరొకరు ఎయిర్‌ఫోర్స్ (మిగతా 2లో)

# సుప్రీంను ఆశ్రయించిన దానం నాగేందర్



**⏭ బీజేపీ కెవియట్ దాఖలు**

**టీ మీడియా, సెప్టెంబర్ 19, హైదరాబాద్ బ్యూరో :**

దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు అనుమతిస్తుందా లేదా అనేది వేచిచూడాల్సి ఉంది. ఈ పిటిషన్?ను సుప్రీంకోర్టు ఎప్పుడు విచారణకు స్వీకరిస్తుందనే విషయంపైనా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ దానం నాగేందర్ దాఖలు చేసిన ఎస్?ఎల్?పీని దేశ సర్వోన్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించి అప్పీలు దాఖలుకు అనుమతిస్తే, హైకోర్టు తీర్పుపై దానం నాగేందర్ అప్పీలు చేసే అవకాశం ఉంటుంది.దానం నాగేందర్?పై హైకోర్టు నిన్న (శుక్రవారం) అనర్హత వేటు వేసింది. బీఆర్ఎస్?లో గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతోపాటు లోక్?సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేశారంటూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్? శాసన సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నిర్వహించిన సీజే ధర్మాసనం, దానంపై అనర్హత వేటు వేస్తూ తీర్పు వెలువరించింది. స్పీకర్, ఎన్నికల కమిషన్?కు ఈ తీర్పు కాపీలు అందించాలంటూ రిజిస్ట్రీని ఆదేశించింది. అయితే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే (మిగతా 2లో)

# రైల్వే టికెట్లను బ్లాక్ చేస్తున్న దళారులు

**పట్టించుకోని అధికారులు**

**టీ మీడియా,సెప్టెంబర్19, అమరావతి బ్యూరో :**



రైల్వే రిజర్వేషన్ టికెట్లను దళారులు భారీగా బ్లాక్ చేస్తున్నారు. రూ.లక్షల్లో లావాదేవీలు జరుగుతున్న ఈ దందాపై రైల్వే యంత్రాంగం దృష్టి సారించడం లేదు. ఇతర రవాణా మార్గాలతో పోలిస్తే రైలు ఛార్జీలు తక్కువగా ఉండడం వల్ల, ప్రయాణికులు ప్రధానంగా రైలు ప్రయాణాన్నే ఎంచుకుంటారు. పండుగ సీజన్లలో, సాధారణ రిజర్వేషన్ టిక్కెట్ల కోసం భారీగా వెయిటింగ్ లిస్టు ఉంటుంది. దీంతో ఎక్కువమంది తత్కాల్ టికెట్లను బుక్ చేసుకునేందుకు మొగ్గు చూపుతారు.

**అడ్డూఅదుపూ లేకుండా విక్రయాలు**

ఐఆర్?సీటీసీ ద్వారా 80 శాతం మంది ప్రయాణికులు రిజర్వేషన్ టికెట్లు బుక్? చేసుకుంటున్నారు. అయితే మిగతా 20 శాతం మంది మాత్రమే బుకింగ్ కేంద్రాల ద్వారా టిక్కెట్లు కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు ఐఆర్?సీటీసీ కేంద్రాల నిర్వాహకులు ముందుగా రిజర్వేషన్ టికెట్లను బ్లాక్ చేసి, ఎక్కువ ధరకు విక్రయిస్తూ ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్నారు. కేంద్రాలపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండాపోతోంది.

పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలి

రెండు నెలల (మిగతా 2లో)

# పాలమూరు రైతులను తొక్కుతున్నడు



**⏭ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**టీ మీడియా,సెప్టెంబర్19, పెబ్బేరు:**

నీ సొంతూరు కొండారెడ్డి పల్లి రైతులు శ్రీశైలం హైవే ఎక్కి కరెంట్ రావడం లేదని ధర్నా చేస్తున్నరు.. కనబడుతలేదా..? రేవంత్ నీకు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఆయన శనివారం నాగర్ కర్నూల్ జిల్లాలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని పరామర్శించి తిరుగు ప్రయాణంలో వనపర్తి జిల్లా పెబ్బేరుకు చేరుకున్నారు. రైతులు సాగు నీరు, కరెంట్ కోతలతో సతమతమవుతున్న నేపథ్యంలో పెబ్బేరు మండలం గుమ్మడం క్రాస్ రోడ్డు వద్ద రైతులతో మాట్లాడారు. గుమ్మడం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన కేటీఆర్ సబ్‌స్టేషన్‌లోని లాగ్‌బుక్స్‌ను పరిశీలించారు. విద్యుత్ కోతల గురించి స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సొంత గ్రామ రైతులు రోడ్డెక్కుతున్నరంటే సిగ్గు లేదా..? ఆ డిప్యూటీ సీఎం ఉన్నడు.. ఎల్‌నినోతోని కరెంట్ వస్తలేదని ఆయన అంటడు. ఎల్‌నినోతో కరెంట్ కాదు.. ఎల్‌నినోతో నీళ్లు కాదు.. దేవుడు నీళ్లిచ్చిండు.. బొగ్గు ఇచ్చిండు.. దేవుడు బ్రహ్మాండంగా అన్ని ఇచ్చిండు. దేవుడు మన కేసీఆర్‌ను కూడా ఇచ్చిండు. కేసీఆర్ కరెంట్ తెచ్చి సబ్‌స్టేషన్లు కట్టిండు. బ్రహ్మాండంగా కరెంట్ ఇచ్చిండు. కానీ దురదృష్టమేంటంటే దేవుడు అన్ని ఇచ్చినా మరి పూజారి కరుణించలేదన్నట్టు ముఖ్యమంత్రిగా కూర్చున్నోడికి తెలివిలేక, కరెంట్ ఇచ్చే తెలివి లేక ఇయ్యాళ్ల రైతులను అవస్తలు పెడుతున్నడని ఫైర్ అయ్యారు. యూరియా ఇచ్చే తెలివిలేదు.. రైతు బంధు ఇచ్చే తెలివిలేదు.. రుణమాఫీ ఇచ్చే తెలివిలేదు.. బోనస్ ఇచ్చే తెలివి లేదు.. ఆఖరికి నీళ్లు ఇచ్చే తెలివి కూడా లేదన్నారు.పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును 90% పూర్తి చేసి కేసీఆర్ మీకు అప్పజెప్పి పోయారు. ఏనుగు వెళ్లింది తోక చిక్కిందన్నట్టు 10 శాతం పని మిగిలి ఉంది. ఓ 4–5 మీటర్ల కాలువ తవ్వితే అక్కడి దాకా కొడంగల్ దాకా నీళ్లు పోతయ్. కానీ ముఖ్యమంత్రికి ఇష్టం లేదు.. జల్దీజల్దీ చేస్తే కేసీఆర్‌కు పేరొస్తది కదా..అది రానియ్యా అని రేవంత్ ఫిక్సయ్యాడని (మిగతా 2లో)

# విశాఖ తీరంలో చంద్రబాబు



**⏭ సముద్ర వ్యర్థాల తొలగింపు,**

**టీ మీడియా, సెప్టెంబర్ 19, విశాఖపట్నం:**

ఆర్‌కే బీచ్‌లో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర––స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సాగర స్వచ్ఛత కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం.. సముద్రాన్ని ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి విముక్తి చేసేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, మత్స్యకారులు, స్కూబా డైవర్లను అడిగి తెలుసుకున్నారు.విశాఖపట్నం ఆర్‌కే బీచ్‌లో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర––స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సాగర స్వచ్ఛత కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం.. సముద్రాన్ని ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి విముక్తి చేసేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, మత్స్యకారులు, స్కూబా డైవర్లను అడిగి తెలుసుకున్నారు.పెదజాలరిపేటలో ఏర్పాటు చేసిన ఓషన్ ప్లాస్టిక్ రికవరీ సెంటర్ పైలట్ సైట్‌ను సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. సముద్రంలో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను డిజిటల్ తూకం వేసే విధానాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ సేకరణలో పాల్గొంటున్న మత్స్యకారులతో చంద్రబాబు ముఖాముఖి మాట్లాడారు. చేపల వేటతో పాటు సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం ద్వారా తమకు ప్రోత్సాహకం లభిస్తోందని, దీంతో అదనపు ఆదాయం సమకూరుతోందని మత్స్యకారులు సీఎంకు వివరించారు. అనంతరం సముద్ర వ్యర్థాల సేకరణకు సంబంధించిన ప్రోత్సాహకాన్ని సీఎం స్వయంగా మత్స్యకారులకు అందించారు.పెదజాలరిపేటలో ఏర్పాటు చేసిన ఓషన్ ప్లాస్టిక్ రికవరీ సెంటర్ పైలట్ సైట్‌ను సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. సముద్రంలో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను డిజిటల్ తూకం వేసే విధానాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ సేకరణలో పాల్గొంటున్న మత్స్యకారులతో (మిగతా 2లో)

# మధ్యాహ్నమైతే మాయం



**⏭ ప్రైవేట్ ప్రాక్టీస్‌కే మొగ్గుచూపుతున్న ప్రభుత్వ వైద్యులు!**

**టీ మీడియా, సెప్టెంబర్ 19, హైదరాబాద్ బ్యూరో :**

చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా వైద్యం చేయించుకోవడం తప్పనిసరి. అయితే వైద్యానికయ్యే ఖర్చు భరించలేక పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు ఆసక్తి చూపుతారు. సమయానికి అక్కడి వైద్యులు కనిపించకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యుల్లో కొందరు (మిగతా 2లో)

## జన్వాడ భూములు పరిశీలించిన కాంగ్రెస్ బృందం (మిగతా 2లో)

## అక్రమాలు జరిగాయని హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

## రైతులకు నోటీసులు (మిగతా 2లో)

## - వివరాలు తెలియజేయాలని వెల్లడి

# అమ్మపై ప్రేమకు పచ్చని ప్రతిరూపం



- మాంటిసోరి విద్యార్థులతో మొక్కలు నాటించిన సర్పంచ్ టోనీ
- 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో విద్యార్థుల భాగస్వామ్యం

**టీ మీడియా,సెప్టెంబర్19,సింగరేణి (కారేపల్లి):**
అమ్మపై ఉన్న ప్రేమను పచ్చని మొక్క రూపంలో చాటడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు కారేపల్లిలోని మాంటిసోరి స్కూల్లో శనివారం 'ఏక్ పెడ్ మా కే నామ్' (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), పంచాయతీ కార్యదర్శి బి.నెహ్రూ,ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, స్కూల్ ప్రిన్సిపాల్ మినీ జోజో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.విద్యార్థులకు మొక్కలు అందజేసి పాఠశాల ప్రాంగణంలో నాటించారు.ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి, అది పెరిగి పెద్దదయ్యే వరకు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.అమ్మపై ఉన్న ప్రేమకు మొక్కను ప్రతీకగా నిలపడంతో పాటు చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి,పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.మొక్కను నాటడంతోనే బాధ్యత పూర్తికాదని,క్రమం తప్పకుండా నీరు పోస్తూ దానిని సంరక్షించాలని సూచించారు. నేడు నాటిన మొక్కలే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు.ప్రతి విద్యార్థి తాను నాటిన మొక్కను కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షించాలని కోరారు.పాఠశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), పంచాయతీ కార్యదర్శి బి.నెహ్రూ,ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపాల్ మినీ జోజో,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జలగంనగర్ పాఠశాల ఆదర్శం




- ఈఎంసీ చైర్ పర్సన్ పి.అనిత

**టీ మీడియా,సెప్టెంబర్19, ఖమ్మం రూరల్ :**
ఒకే పాఠశాలకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందడంతో జిల్లాకే మన పాఠశాల ఆదర్శం అయ్యిందని ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని జలగం నగర్ ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమం జరిగింది. అనంతరం స్థానిక కౌన్సిలర్ బోయిన కృష్ణకుమారి అధ్యక్షతన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ పి.అనిత ఇటీవల జిల్లా స్థాయిలో గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులు పొందిన పాఠశాల హెచ్ఎం శాంసన్ తో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క పాఠశాల నుంచి ఐదుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందటం అరుదైన సంఘటనగా ఆమె పేర్కొన్నారు.ప్రస్తుతం పాఠశాలలో 400 మంది విద్యార్థులు ఉండటం సాధారణ విషయం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ఇంత నమ్మకం పెంచే విధంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. పాఠశాలపై నమ్మకంతో పిల్లలను సర్కారు బడికి పంపిస్తున్న తల్లిదండ్రులను ప్రశంసించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా అత్యుత్తమ ఫలితాలు విద్యార్థులు సాధించే విధంగా రెట్టింపు ఉత్సాహంతో విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ఆదిలక్ష్మి, రాజిదా బేగం, చీనియ, షాబుద్దీన్, ఎస్ఎంసి చైర్ పర్సన్ విజయలక్ష్మి, కాలనీ పెద్దలు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవాభావం అలవరుచుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏసీపీ తిరుపతిరెడ్డి

**టీ మీడియా,సెప్టెంబర్19, ఖమ్మం రూరల్:**
అన్నం పరబ్రహ్మ స్వరూపం వంటిదని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం నాయుడుపేట గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మెగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కమిషనర్, ఏసిపి, సీఐలు ముష్కరాజ్, సంజీవ్ హాజరయ్యారు. తొలుత గణేష్ మండపంలో సిద్ధి వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండటం అలవర్చుకోవాలన్నారు. అన్నదానం



వంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వారు సూచించారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకునే విధంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు చొరవ తీసుకోవాలని, విజయవంతం చేసే విధంగా ప్రజలు సహకరించాలని వారు సూచించారు. క్రమంలో పలువురు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ఏడీసీగా మేజర్ నవ్య షెకావత్

(మొదటి పేజీ తరువాయి)
నుంచి ఎంపికవుతారు. ఇప్పుడు ఆర్మీ నుంచి ఎంపికైన వారిలో మేజర్ నవ్య ఒకరు.

**మహిళా సాధికారతకు ప్రతీక**

దేశ రక్షణ రంగంలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాదు, అత్యున్నత నాయకత్వ స్థానాలను కూడా అధిరోహించగలరని మేజర్ నవ్య షెకావత్ నిరూపించారు చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో పురుషులతో సమానంగా కఠినమైన శిక్షణను పూర్తి చేసి కోట్లాది మంది బాలికలకు, యువతులకు ఆమె ఒక రోల్ మోడల్‌గా నిలిచారు. సికార్ జిల్లాలోని కేర్పురా లాంటి చిన్న గ్రామం నుంచి దేశంలోనే అత్యున్నత కార్యాలయమైన రాష్ట్రపతి భవన్‌కు చేరుకోవడం సాధారణ విషయం కాదు. 2021లో సైన్యంలో అధికారిగా ప్రస్థానం మొదలుపెట్టి, ఐదేళ్లలోనే మేజర్ పదవిని అందుకోవడం, ఆ తర్వాత రాష్ట్రపతి ఏడీసీగా నియామకమైన అందరి దృష్టిని ఆకర్షించారు.

# పోలీసు లాంఛనాలతో ఆర్ఐ సతీష్‌కు తుది వీడ్కోలు

- శాంతినగర్‌లో అంతిమ సంస్కారాలు

**టీ మీడియా,సెప్టెంబర్19,సింగరేణి(కారేపల్లి):**
నిజామాబాద్ జిల్లాలో ఏఆర్ ఆర్ఐగా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన హనుమకొండ సతీష్ (40) అంతిమ సంస్కారాలు శనివారం ఆయన స్వగ్రామమైన సింగరేణి మండలం శాంతినగర్‌లో పోలీసు అధికారిక లాంఛనాలతో నిర్వహించారు.కుటుంబ సభ్యులు, బంధువులు,పోలీసు అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు సతీష్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు.పిస్టల్‌ను శుభ్రపరిచే క్రమంలో ప్రమాదవశాత్తు మిస్‌ఫైర్ కావడంతో సతీష్ మృతి చెందారు.ఆయన మృతదేహాన్ని స్వగ్రామం శాంతినగర్‌కు తీసుకురాగా అంతిమ సంస్కారాలకు నిజామాబాద్ ఏఆర్ ఏసీపీ బి. కృష్ణ, ఏఆర్ ఆర్ఐ (అడ్మిన్) డి.హరికుమార్‌తో పాటు ఆర్ఐలు,ఆర్ఎస్ఐలు,ఇతర పోలీసు సిబ్బంది హాజరై నివాళులర్పించారు.అంతిమ సంస్కారాల సందర్భంగా పోలీసు బలగాలు అధికారిక లాంఛనాలతో గౌరవ వందనం సమర్పించాయి.సతీష్‌కు గౌరవ సూచకంగా



గాలిలోకి తుపాకులతో కాల్పులు జరిపి తుది వీడ్కోలు పలికారు.అంతకుముందు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు రూ.30 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును పోలీసు అధికారులు అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సతీష్ విధి నిర్వహణలో క్రమశిక్షణతో,నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేసేవారని గుర్తుచేసుకున్నారు.పోలీసు శాఖకు ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులతో పాటు పోలీసు శాఖకు తీరని లోటని తెలిపారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వం,పోలీసు శాఖ తరపున రావాల్సిన ప్రయోజనాలను త్వరితగతిన అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సతీష్‌కు భార్య కళ్యాణి,కుమార్తె,కుమారుడు ఉన్నారు.అంతిమ సంస్కారాల్లో సీఐలు హనుమకొండ వెంకటేశ్వర్లు, తాటిపాముల సురేష్,పోలీసు సిబ్బందితో పాటు స్థానిక నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్,అడపా పుల్లారావు,హనుమకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన్వాడ భూములు పరిశీలించిన కాంగ్రెస్ బృందం

**టీ మీడియా, సెప్టెంబర్ 19, హైదరాబాద్ బ్యూరో :**
రంగారెడ్డి జిల్లాలోని జన్వాడ ఫామ్‌హౌస్ భూములను కాంగ్రెస్ బృందం పరిశీలించింది. సీనియర్ నేత కోదండ రెడ్డి నేతృత్వంలోని బృందం ఈ భూముల పరిశీలన కోసం వెళ్లింది. అయితే కేటీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని పక్కకు తప్పించడంతో కాంగ్రెస్ బృందం భూములు పరిశీలించింది.

జన్వాడ వద్ద బుల్కాపూర్ నాలా ఆక్రమణలకు గురైందని, ఈ నాలా వాటర్ హుస్సేన్ సాగర్?లో కలవాల్సి ఉందని, సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్న శర్వత్ తెలిపారు. బుల్కాపూర్ నాలాపై ఆక్రమణలు జరిగి ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని పోరాడుతున్నట్లు ఆమె తెలిపారు. ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మల్లు రవి, ఆది శ్రీనివాస్ పలువురు భూములను పరిశీలించారు.

**జన్వాడ ఫామ్‌హౌస్ భవన నిర్మాణానికి అనుమతి లేదు**

జన్వాడ భూములపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసిన ఎంపీ జన్వాడలో అక్రమ ఫాంహౌస్‌లు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఇక్కడ భవన నిర్మాణానికి అనుమతి లేదని మున్సిపల్ కమిషనర్?కు ఫోన్‌లో చెప్పారు. గతంలో అడిగితే సర్పంచ్ అనుమతితో నిర్మించుకున్నట్లు యజమాని చెప్పారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ప్రదీప్‌రెడ్డి కేటీఆర్‌కు బినామీ అని ఎంపీ చామల పేర్కొన్నారు.

ఫామ్‌హౌస్ వద్దకు వస్తే ప్రదీప్‌రెడ్డి కేసులు పెడతామన్నారని, ఇన్ని ఎకరాల్లో ఫామ్‌హౌస్ ఎలా కట్టుకున్నారని చామల కిరణ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. సర్వే నంబర్ 311, 301, 313లో అక్రమాలు జరిగితే నిగ్గు తేలుస్తామని సవాల్ చేశారు. ఈ భూములన్నీ సత్యం రామలింగరాజువని, డీ అండ్ యూ కంపెనీ పేరు మీద భూములు ట్రాన్స్‌ఫర్ చేశారని చామల తెలిపారు. వేరే కంపెనీ నుంచి ఈ భూములను ప్రదీప్‌రెడ్డి పేరుపై ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని, 111 జీవోతో సత్యం రామలింగరాజు ఆస్తులు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.

# రైల్వే టికెట్లను బ్లాక్ చేస్తున్న దళారులు

(మొదటి పేజీ తరువాయి)
ముందుగా అయ్యే ఓపెనింగ్స్?తో పాటు తత్కాల్ టిక్కెట్లను ఇదే తరహాలో బ్లాక్ చేస్తున్నారు. అవకాశాన్ని బట్టి వాటిని అధిక ధరలకు అమ్ముతున్నారు. రాబోయే దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగల నేపథ్యంలో టిక్కెట్ల మళ్లింపును నివారించడానికి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

**ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో**

ఇతరుల కంటే ముందుగా ఐఆర్‌సీటీసీ ద్వారా రిజర్వేషన్ టిక్కెట్లను దళారులు బ్లాక్ చేస్తున్నారు. దీనిపై గతంలో అధికారులు గతంలో ఆంక్షలు విధించారు. రైల్వే రిజర్వేషన్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల సమయంలో తత్కాల్ బుకింగ్ ప్రారంభమైన 15 నిమిషాల తర్వాత ఐఆర్?సీటీసీలో ఓపెన్ అయ్యేలా సమయ వేళలు మార్చారు. ఐఆర్‌సీటీసీ కేంద్రాల్లోని కొందరు నిర్వాహకులు రిజర్వేషన్లు ప్రారంభమైన వెంటనే ఐఆర్‌సీటీసీ సిస్టమ్‌లో టిక్కెట్లను బుక్ చేయడానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నారు. గతంలో ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు తనిఖీల్లో బయటపడ్డాయి.

**కౌంటర్ల వద్ద పాగా**

విజయవాడ రైల్వేస్టేషన్‌లోని ప్రధాన రిజర్వేషన్ కార్యాలయంతో పాటు నగరంలోని గవర్నర్‌పేట్, మధురానగర్, తారపేట్‌లోని రైల్వే రిజర్వేషన్ కేంద్రాలు దళారులకు అడ్డాగా మారాయి. రాత్రి నుంచే దళారులు కౌంటర్ల వద్ద మకాం వేసి, టిక్కెట్లు తీసుకుంటున్నారు. తిరిగి వాటిని ప్రయాణికులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కొంతమంది రైల్వే సిబ్బంది కూడా వీరితో కుమ్మక్కవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

# విశాఖ తీరంలో చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)
చంద్రబాబు ముఖాముఖి మాట్లాడారు. చేపల వేటతో పాటు సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం ద్వారా తమకు ప్రోత్సాహకం లభిస్తోందని, దీంతో అదనపు ఆదాయం సమకూరుతోందని మత్స్యకారులు సీఎంకు వివరించారు. అనంతరం సముద్ర వ్యర్థాల సేకరణకు సంబంధించిన ప్రోత్సాహకాన్ని సీఎం స్వయంగా మత్స్యకారులకు అందించారు.

# రైతులకు నోటీసులు

- వివరాలు తెలియజేయాలని వెల్లడి

**టీ మీడియా,సెప్టెంబర్19, మర్కూక్ :**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్ శివారు భూముల్లో సర్వే కొనసాగుతోంది. ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్, వరదరాజ్?పూర్ గ్రామాల సరిహద్దులోని 325 సర్వే నంబర్?లోని 388 ఎకరాల భూములకు సంబంధించి సర్వే కొనసాగుతున్న విషయం తెలిసిందే. సర్వే నెంబర్ 325లోని 388 ఎకరాల భూములపై ఆరా తీసి సర్వే నెంబర్లు, గతంలో ఉన్న రైతుల పేర్లపై సైతం వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుత రెవెన్యూ రికార్డులపై దృష్టి సారించిన అధికారులు వివరాలను నివేదికల రూపంలో సిద్ధం చేస్తున్నారు.

మరోవైపు ఎర్రవల్లిలోని సర్వే నెంబరు 325లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు అధికారులు నోటీసులు ఇస్తున్నారు. విడతల వారీగా నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది.

# పాలమూరు రైతులను తొక్కుతున్నడు

(మొదటి పేజీ తరువాయి)
కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నార్లాపూర్ దగ్గర ఒక పంప్ ఆన్ చేసి పోయిండు. మరి కేసీఆర్ చేసిన పనే అని రైతులకు తెలుస్తది.. తప్ప నాకు పేరు రాదు అని చెప్పి.. రేవంత్ రెడ్డి ఎప్పుడూ తొక్కుకుంటూ వచ్చిన.. పండబెట్టిన అని డైలాగ్ చెబుతుంటడు. నిజంగానే ఇయ్యాళ్ల పాలమూరు వ్యవసాయాన్ని పండబెట్టిండు.

# మధ్యాహ్నమైతే మాయం

(మొదటి పేజీ తరువాయి)
మధ్యాహ్నం తర్వాత మాయమవుతున్నారు. బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి పెద్దాసుపత్రుల వరకు ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సాధారణంగా వైద్యులు బస్తీ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు తప్పనిసరిగా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. గ్రేటర్? పరిధిలో సుమారుగా 200 వరకు బస్తీ దవాఖానాలున్నాయి. వాటిలో అనేక కేంద్రాల్లో ఉదయం 11 అయితే కానీ వైద్యులు కనిపించని పరిస్థితులు నెలకొన్నాయి.

# సుప్రీంను ఆశ్రయించిన దానం నాగేందర్

(మొదటి పేజీ తరువాయి)
సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్ వ్యాజ్యం దాఖలు చేస్తే తన వాదనలు కూడా వినాలని కౌశిక్ రెడ్డి పిటిషన్?లో పేర్కొన్నారు.

**హైకోర్టు తీర్పుపై స్పందించిన దానం నాగేందర్**

హైకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నానని తెలిపారు. సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని ఆయన వివరించారు. ప్రజాక్షేత్రంలోనే, ఎన్నికల్లోనే పోరాడతామన్నారు. ఎన్నికల్లో పోరాడటం తనకు కొత్త కాదని దానం వివరించారు. పోరాటాలు చేసి ఈ స్థాయికి వచ్చినవాడినని తెలిపారు.

**అక్టోబర్?లో విచారణ**

దానంపై అనర్హత వేటు వేయాలంటూ 2024 ఏప్రిల్?లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో బీఆర్?ఎస్? సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 3 నెలల్లో నిర్ణయాన్ని వెలువరించాలంటూ సర్వోన్నత న్యాయస్థానం 2025 జులై 31న స్పీకర్?కు గడువు విధించడంతో ఈ మార్చి 11న స్పీకర్ తీర్పు వెలువరించారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి.

# రూ.1.38 కోట్ల విలువైన రద్దైన నోట్లు పట్టివేత!



**8 మంది అరెస్ట్**

**టీ మీడియా,సెప్టెంబర్19, హనుమకొండ :**
రద్దయిన కరెన్సీ నోట్లను మార్పిడి చేస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు చేశారు హనుమకొండ జిల్లా కాజీపేట పోలీసులు. ఈ వ్యవహారంలో ఎనిమిది మంది ముఠా సభ్యులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1,38,50,000 (రద్దయిన రూ.500, రూ.1,000) నోట్లను, ఓ కారు, 10 స్మార్ట్?ఫోన్లు, ప్రస్తుత నగదు రూ.6 వేలను స్వాధీనం చేసుకుని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. మరో నిందితుడు రియాజ్? పరారీలో ఉన్నట్లుగా పోలీసులు వివరించారు. ఈ మేరకు కాజీపేట పోలీస్?స్టేషన్?లో ఏసీపీ ప్రశాంత్? రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.
ఏసీపీ ప్రశాంత్ రెడ్డి కథనం ప్రకారం
బెంగళూరుకు చెందిన ముల్లా అబ్బాస్ అలీ ఎలియాస్ ఎంఎ అలీ అనే వ్యక్తి హైదరాబాద్ నగరంలో బిల్డర్ వద్ద ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే రియల్ ఎస్టేట్ వ్యాపారులైన మంచిర్యాల జిల్లాకు చెందిన బాషనేని మల్లేశ్, కరీంనగర్ జిల్లాకు చెందిన తంగెళ్ల కృష్ణమోహన్, సిద్దిపేట జిల్లాకు చెందిన కుక్కల సంపత్, హనుమకొండ జిల్లాకు చెందిన రైనాకుల శ్రీధర్, బాలసముద్రానికి చెందిన పల్లపు రాజు, వరంగల్ జిల్లాకు చెందిన మాంకాల గణేశ్, కరీమాబాద్‌కు చెందిన మహంకాళి శ్యాంసుందర్‌తో పరిచయం ఏర్పడి ముఠాగా ఏర్పడ్డారు. సులువుగా డబ్బు సంపాదించేందుకు రద్దయిన నోట్ల మార్పిడిని ఎంచుకున్నారు.
రద్దు చేసిన నోట్లు కారులో తీసుకువెళుతూ
వీరంతా చెన్నైకి చెందిన రియాజ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి నుంచి 2016లో ప్రభుత్వం రద్దు చేసిన రూ.500, రూ.1,000 కరెన్సీ నోట్లను తీసుకొని ఓ కారులో వరంగల్, హనుమకొండలో మార్పిడి చేసేందుకు వచ్చారు. శుక్రవారం కాజీపేట జంక్షన్?లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా కారు ఆపకుండా పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బృందాలుగా వెళ్లి నిందితులను పట్టుకున్నారు. ఈ కేసులో ముఠాను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందికి రివార్డులు ప్రకటించనున్నట్లు సీపీ శ్వేత వెల్లడించారు.

# నాయి బ్రాహ్మణుల ఆందోళన..




**సంప్రదింపులు జరిపిన ఆలయ అధికారులు**

**టీ మీడియా,సెప్టెంబర్19, వేములవాడ :**
వేములవాడ రాజన్న ఆలయ రెండవ కళ్యాణ కట్టలో విధులు నిర్వహించే నాయి బ్రాహ్మణులు శనివారం తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. తాము గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి జీతభత్యాలు లేకుండానే రెండవ కళ్యాణకట్టలో పనిచేస్తున్నామని తెలిపారు. భక్తులు ఇచ్చే కానుకల మీదే ఆధారపడి తాము పనిచేస్తుండగా రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లాకు చెందిన భక్తులు అడగకముందే ఇచ్చిన నగదును తాము బలవంతంగా వసూలు చేశారన్న నేపాన్ని సంబంధిత అధికారి ఈవో దృష్టికి తీసుకెళ్లి తమకు ఒక్కొక్కరికి 15వేల రూపాయల జరిమానా విధించారని వాపోయారు. అయితే తాము ఎవరిని బలవంతంగా డబ్బులు అడగడం లేదని ఇస్తే తీసుకుంటున్నామని లేదంటే ఊరుకుంటున్నామని చెప్పారు.తమకు కూడా ఇబ్బందిగా ఉన్నందున మొదటి కళ్యాణ కట్టలో పనిచేసే నాయి బ్రాహ్మణుల తరహాలో కమిషన్, లేదంటే వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తూ విధులను బహిష్కరించారు. దీంతో రాజన్న ఆలయ ఏఈవో మహేష్, పర్యవేక్షకుడు శ్రీనివాస్ శర్మ, వంశీ మోహన్ తో పాటు రెండవ కళ్యాణ కట్టను పర్యవేక్షిస్తున్న కాంట్రాక్టర్ సంబంధించిన వారు వచ్చి సంప్రదింపులు జరిపారు. సమస్యలు పరిష్కరించేందుకు రెండు రోజుల గడువు కోరినందున తాము యధావిధిగా విధులు నిర్వహిస్తామని నాయి బ్రాహ్మణులు నరసయ్య, లక్ష్మణ్, తిరుపతి, శ్రీశైలం, దామోదర్ తదితరులు తెలిపారు.

# వినాయక ఉత్సవాల్లో ఇద్దరు మృతి



**డీజే శబ్దానికి ఒకరు, గుండెపోటుతో మరొకరు**

**టీ మీడియా, సెప్టెంబర్ 19, కర్నూలు :**
వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా మోగించిన డీజే శబ్దం తీవ్రత కారణంగా కర్నూలు రూరల్ మండలం ఇ. తాండ్రపాడు గ్రామానికి చెందిన శివమ్మ (36), శుక్రవారం రాత్రి మృతి చెందారు. మరో ఘటనలో నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో వినాయక విగ్రహ ఊరేగింపులో పాల్గొని ఇంటికెళ్లిన కొద్దిసేపటికే ఓ యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు.
కళ్లు తిరిగి రోడ్డుపై పడి
శివమ్మ భర్త, కుమారుడు గతంలోనే చనిపోవడంతో ఇ.తాండ్రపాడులోని తన సోదరుడి ఇంటి వద్ద నివసిస్తున్నారు. నిమజ్జనం సందర్భంగా గ్రామంలో డీజే ఏర్పాటు చేయడంతో ఆమె అక్కడికి వెళ్లారు. డీజే శబ్దాలకు అనుగుణంగా కొద్దిసేపు నృత్యం కూడా చేశారు. ఆ తర్వాత కొద్దిసేపటికి కడుపులో నొప్పి వస్తోందంటూ మండపం నుంచి ఇంటికి బయలుదేరారు. అక్కడి నుంచి కొద్దిదూరం వెళ్లేసరికే ఆయా భారీ శబ్దాల తీవ్రత తట్టుకోలేక కళ్లు తిరిగి రోడ్డుపై పడిపోయారు. స్థానికులు ఆమెను ఆసుపత్రి తీసుకెళ్లి పరీక్షలు చేయించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు.
ఊరేగింపులో పాల్గొని ఓ యువకుడు మృతి
వినాయక విగ్రహ ఊరేగింపులో పాల్గొని ఇంటికెళ్లిన కొద్దిసేపటికే ఓ యువకుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన శుక్రవారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో చోటుచేసుకుంది. ఇందిరానగర్‌కు చెందిన గణేశ్‌గౌడ్(23) స్థానికంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గరకు వెళ్లారు. అక్కడ విగ్రహ ఊరేగింపులో పాల్గొని నృత్యాలు చేశారు. అస్వస్థతకు గురికావడంతో ఇంటికెళ్లారు. వెళ్లిన కొద్దిసేపటికే అకస్మాత్తుగా తీవ్రమైన గుండెపోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.
డీజే శబ్దాల ప్రభావంపై తేలిన అంశాలు
డీజే శబ్దాల ప్రభావంపై జర్మనీలోని మెయిన్జ్ వర్సిటీ మెడికల్ సెంటర్ నిర్వాహకులు యువకుల నుంచి వృద్ధుల వరకు వయసుల వారీగా 15 వేల మందిపై అధ్యయనం చేశారు. భారీ స్పీకర్లు, డీజే శబ్దాలు ఇలా ఏ సంగీతమైనా ఓ నిర్దిష్ట పరిమితి దాటితే గుండె లయ మారుతున్నట్లుగా గుర్తించారు. మానసిక ఒత్తిడికి సైతం గురవుతున్నట్లు తేలింది. "డీజే వంటి భారీ శబ్దాలతో ఒత్తిడి, బీపీ, గుండె కొట్టుకోవడం అమాంతం పెరుగుతాయి. రక్తపోటు పెరిగి మెదడులోని నరాలు చిట్లి బ్రెయిన్‌స్ట్రోక్‌తో చనిపోయే ప్రమాదం ఉంది. నరాలు దెబ్బతిని పక్షవాతం రావచ్చు. బైపాస్ సర్జరీ చేయించుకున్న వారు, స్టంట్స్ వేయించుకున్న వారికి కార్డియాక్ అరెస్ట్ వస్తుంది. వంద డెసిబుల్స్ పైగా శబ్దాన్ని ఎక్కువ సమయం వింటే వినికిడి సమస్యలు తలెత్తుతాయి. చిన్న పిల్లల్లో పలుచని అంతర పొరలు చిట్లిపోయి శాశ్వత వినికిడి లోపం వస్తుంది" అని విశాఖ కేజీహెచ్ గుండె వ్యాధుల విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ జి.వి.రెడ్డి ఇటీవల చెప్పారు.

# బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం




**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత**

**టీ మీడియా, సెప్టెంబర్ 19, పెద్దపల్లి :**
పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పెద్దపల్లి జిల్లాప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మిషన్ బాల సురక్ష--శిక్షా, న్యాయ 2026లో భాగంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులకు పిల్లల హక్కులపై వన్ డే సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయని తెలిపారు.పిల్లలకు చదువుతో పాటు మంచి నడవడిక, రక్షణ, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం, చట్టపరమైన రక్షణలు, న్యాయపరమైన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన భద్రతా సూత్రాలను నేర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించడానికే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక స్థితిని కూడా గమనించాలని సూచించారు. అనంతరం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (పోక్సో) కే స్వప్న రాణి, డీసీపీ రాంరెడ్డి , పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మేకల మల్లేశం యాదవ్, ఇన్ చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి హన్మంతు, గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జితేందర్, లీగల్ కం ప్రొవిషన్ ఆఫీసర్ రజిత, న్యాయ, పోలీస్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# డిస్‌ప్లేలో తక్కువ.. బిల్లులో ఎక్కువ




**రిలయన్స్ మార్ట్‌లో 'స్మార్ట్' దోపిడీ**

**టీ మీడియా,సెప్టెంబర్19,నేరేడుచర్ల:**
ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో సామాన్యులను ఆకర్షిస్తున్న బడా సూపర్ మార్కెట్లలో వినియోగదారుల జేబులకు 'స్మార్ట్'గా చిల్లు పడుతోంది. వస్తువుల ర్యాక్‌ల వద్ద తక్కువ ధరల ట్యాగ్‌లు ప్రదర్శించి, తీరా బిల్లింగ్ కౌంటర్ వద్దకు వెళ్లేసరికి అధిక ధరలు వేసి మోసగిస్తున్న వైనం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని రిలయన్స్ మార్ట్‌లో వెలుగుచూసింది.
వెలుగుచూసిన బిల్లింగ్ గోల్‌మాల్
బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... నేరేడుచర్ల రిలయన్స్ మార్ట్‌కు నిత్యావసర సరుకులు కొనుగోలు చేసేందుకు వెళ్లిన వినియోగదారులకు చేదు అనుభవం ఎదురైంది. షెల్ఫ్‌లో చూసిన రేటుకు, చేతికి వచ్చిన బిల్లులోని రేటుకు స్పష్టమైన వ్యత్యాసం కనిపించింది.
వస్తువు పేరు –షెల్ఫ్‌లో చూపించిన రేటు,బిల్లులో వేసిన వేరే రేటు : వినియోగదారుడిపై పడ్డ అదనపు భారం
కోల్గేట్ టూత్ పేస్ట్ ?206.00 డిస్ప్లేలో బిల్లులో ?217.75 వచ్చింది. అదనంగా 11.75 రూపాయలు, అలాగే సర్ఫ్ ఎక్సెల్ వ్యాల్యూ ప్యాక్ డిస్ప్లే లో ?114.00 రూపాయలు ఉండగా, బిల్లులో ?121.50 రూపాయలు వచ్చింది. అంటే అదనంగా ?7.50 రూపాయలు.ఒక్కో వస్తువుపైనే సుమారు రూ. 7 నుంచి రూ. 12 వరకు అధికంగా బిల్లు చేస్తుండటాన్ని ఓ అప్రమత్తమైన వినియోగదారుడు గుర్తించి సిబ్బందిని ప్రశ్నించారు. అయితే సిస్టమ్ అప్‌డేట్ కాలేదనో, ఆఫర్ ముగిసిందనో సిబ్బంది దాటవేత ధోరణి ప్రదర్శించినట్లు బాధితుడు వాపోయాడు.
రోజుకు వేలల్లో అక్రమ వసూళ్లు?
చాలామంది కొనుగోలుదారులు సూపర్ మార్కెట్లలో వస్తువులన్నీ ట్రాలీలో వేసుకుని, చివర్లో ఒకేసారి మొత్తం బిల్లు చెల్లించి వెళ్లిపోతుంటారు. ప్రతి ఐటమ్‌ను ప్రదర్శన రేటుతో సరిచూసుకునే తీరిక అందరికీ ఉండదు. దీన్నే ఆసరాగా చేసుకుని నిత్యం వందలాది మంది వినియోగదారుల నుంచి ఇలా అదనపు మొత్తాలను గుట్టుచప్పుడు కాకుండా దండుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక వినియోగదారుడిపై రెండు వస్తువులకే దాదాపు ?19 వరకు తేడా వస్తే, రోజూ జరిగే వ్యాపారంలో ఎన్ని వేల రూపాయల అక్రమ లాభం గడిస్తున్నారో అర్థం చేసుకోవచ్చని మండిపడుతున్నారు.
అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి
వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం డిస్‌ప్లేలో చూపించిన రేటు కంటే ఒక్క పైసా ఎక్కువ వసూలు చేసినా అది తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. ఇలాంటి మోసపూరిత వ్యాపార విధానాలపై లీగల్ మెట్రాలజీ (తూనికలు–కొలతల శాఖ), పౌరసరఫరాల అధికారులు వెంటనే స్పందించి నేరేడుచర్ల రిలయన్స్ మార్ట్‌పై తనిఖీలు నిర్వహించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని వినియోగదారుల హక్కులను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

# భూ రీ సర్వేను వేగవంతం



**కలెక్టర్ అంకిత్**

**టీ మీడియా, సెప్టెంబర్ 19, బూర్గంపహాడ్ :**
భూ రీ సర్వే పనులను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాక పట్టీనగర్ రెవెన్యూ విలేజ్ పరిధిలో అంజనాపురం ప్రాంతంలో కొనసాగుతున్న డిజిటల్ భూ రీ సర్వే పనులను శనివారం క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యేక పరికరాలతో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ భూముల కొలతలు, సర్వే విధానం, వివరాల నమోదు అంశాలను తాసీల్దార్ కేఆర్కే ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల పురోగతిపై సమీక్ష చేశారు. 1863 ఎకరాలకు 1698 ఎకరాల్లో సర్వే పూర్తయిందని లైసెన్స్ సర్వేయర్లు యుగంధర్, అనూషలు కలెక్టర్‌కు వివరించారు. అటవీశాఖకు సంబంధించిన 200 ఎకరాల భూములకు అనుమతులు లభించలేదని, అనుమతులు వచ్చిన వెంటనే వాటి సరిహద్దుల సర్వేను పూర్తిచేస్తామని తెలిపారు. మిగిలిన పనులు కూడా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి అభిప్రాయాలు, సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే సమయంలో భూ యజమానులు తమ భూములకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కోరారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న డిజిటల్ రీ సర్వేతో భూముల వివరాలు ఖచ్చితంగా నమోదవుతాయని, భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలు తగ్గించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు సమన్వయంతో పనిచేసి రీ భూ సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో పంచాయతీ సర్పంచ్ బానోత్ పద్మ, ఉప సర్పంచ్ వెంకటరమణ, అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# హెచ్-1బీ వీసాలపై ట్రంప్ నిషా

(మొదటి పేజీ తరువాయి)
92 శాతం తగ్గిన రిజిస్ట్రేషన్లు
అమెరికా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన హెచ్–1బీ ప్రోగ్రాం పూర్తిగా దారితప్పిందని ట్రంప్ ఆరోపించారు. చట్ట ప్రకారం సమాన వేతనం చెల్లించాల్సి ఉన్నా అమెరికన్ల కంటే హెచ్–1బీ వీసాదారులకు 9వేల నుంచి 20 వేల డాలర్లు తక్కువ ఇస్తున్నారని ఆక్షేపించారు. 2025లో ఫీజు నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత భారీ ఐటీ ఔట్‌సోర్సింగ్ సంస్థలు దాఖలు చేసిన హెచ్–1బీ రిజిస్ట్రేషన్లు 92 శాతం తగ్గాయని వైట్‌హౌస్ తెలిపింది. అలాగే కాన్సులర్ ప్రాసెసింగ్ అభ్యర్థనలు దాదాపు 97 శాతం తగ్గినట్లు పేర్కొంది.

# పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు




▸▸| శీలం ఆంజనేయులు,ఎం. సతీష్

**టీ మీడియా ,సెప్టెంబర్ 19, కూసుమంచి:**
పి ఆర్ టి యుబిటీఎస్, కూసుమంచి మండల శాఖ నూతన అధ్యక్షులుగా శీలం ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన మండలంలోని గురువాయిగూడెం గ్రామపంచాయతీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా ఎం సతీష్ ఏకగ్రీవ ఎన్నికయ్యారు. శనివారం కూసుమంచి లో జరిగిన పి ఆర్ టి యు మండల శాఖ సర్వసభ్య సమావేశంలో వీరి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అలాగే మండల శాఖ అసోసియేట్ అధ్యక్షుడిగా ఏ. లక్ష్మీనారాయణ, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా సీహెచ్. కృష్ణవేణి, ఉపాధ్యక్షులుగా బి. పాపారావు, సీహెచ్. మురళీమోహన్, మహిళా ఉపాధ్యక్షురాలిగా పి. విజయరూపిణి,కార్యదర్శులుగా బి. ఉపేందర్‌రావు, డి. నాగేశ్వరరావు, మహిళా కార్యదర్శులుగా బి. చైతన్య రవళి, కే. వాణి, జె. సునీత, షబానా బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమపై విశ్వాసంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న పీఆర్టీయూ కూసుమంచి మండల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సభ్యులందరినీ సమన్వయం చేసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, సంఘ బలోపేతంకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అధ్యక్షులు శీలం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం సతీష్ తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ––టీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, పీఆర్టీయూ మాసపత్రిక ఎడిటోరియల్ సభ్యులు జి. వెంకటరమణ, రాష్ట్ర బాధ్యులు కే. రాజశేఖర్, మల్లికార్జున్, సోమయ్య, అనంత్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, సర్వర్ మియా, ఈర్ల కృష్ణతో పాటు పలువురు ఉపాధ్యాయులు, పీఆర్టీయూ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాఆరోగ్యాన్ని కాపాడండి

**టీ మీడియా, సెప్టెంబరు 19, పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోనీ 3 వ వార్డులో గత పది రోజులుగా స్తానిక సుభాష్ చౌక్ లోని ఎన్ ఆర్ జి షాపు ముందు పైపు లైన్ లీకేజీలో నీళ్లు వృథా అయ్యి (రివర్స్ పంపింగ్) లో కొద్దిపాటి నీళ్లు వెనక్కి వచ్చి పైపులలో వుండి నీరు కలుషితం అయ్యి అనారోగ్య సమస్యలు వస్తాయని కావునా మున్సిపల్ అధికారులు స్పందించి త్వరగా లీకేజీ నీ సరి చేయాలనీ ప్రజా అరోగ్యాన్ని కాపాడాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



# వినాయక భక్త జన సంకీర్తన



**టీ మీడియా, సెప్టెంబర్ 19 ,కూసుమంచి:**
మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో బొడ్రాయి బజార్ సెంటర్లో వినాయక మండపం వద్ద శనివారం రాత్రి స్థానిక భక్త భజన మండలి సభ్యులతో జరిగిన సంకీర్తన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంటుంది. హనుమాన్ చాలీసా, సంకీర్తన పారాయణంతో భజన బృందం సభ్యులు పాటలను ఆలపించారు. అనంతరం వినాయకుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు అంబాల వెంకటేశ్వర్లు–సత్యావతి, వినోద్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య, సభ్యులు ముద్రబోయిన వెంకటనారాయణ, వీరబాబు, సైదులు, మీరా, బెజవాడ శ్రీకాంత్, కొండా నగేష్, యాదగిరి పాల్గొనగా, భజన బృందం సభ్యులు చెన్నా వెంకన్న, చెన్నా విజయ్, అంబాల సైదులు, గోగుల అంజయ్య, చెన్నా వీరభద్రం, చారి, భాస్కరచారి తదితరులు పాల్గొని పాటలు పాడారు.

# చేయూత కు డబ్బులు అడిగితే ఇవ్వకండి..



**కమిషనర్ జే అరుణ శ్రీ**

**టీ మీడియా, సెప్టెంబర్ 19, రామగుండం :**
చేయూత పథకం కింద పింఛన్లు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే ఎట్టి పరిస్థితిలో ఇవ్వకూడదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జే అరుణ శ్రీ స్పష్టం చేశారు. మధ్యవర్తులు, దళారులు ఇళ్ల వద్దకు వచ్చి చేయూత పింఛన్లు ఇప్పిస్తామంటే నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి చేయూత పింఛన్‌ను పారదర్శకంగా అందించేందుకు కలెక్టర్ నియమించిన డిజిగేట్నటెడ్ వెరిఫికేషన్ ఆఫీసర్ (డీవీఓ)తో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో దరఖాస్తుల పరిశీలన, క్షేత్ర స్థాయి విచారణ జరుగుతుందని తెలిపారు. డీవీఓలు నేరుగా మీ ఇళ్ల వద్దకే వచ్చి దరఖాస్తులో పేర్కొన్న వివరాలను, అవసరమైన ధృవపత్రాలను పరిశీలిస్తారని తెలిపారు. ఈ క్షేత్ర స్థాయి విచారణ ముగిసిన తర్వాత ప్రభుత్వ నిబంధనలకు లోబడి అర్హత కలిగిన వారికి పింఛన్ మంజూరు చేస్తారని తెలిపారు. అంతేగానీ చేయూత పింఛన్ కోసం ఆశపడి మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు

# ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో మొక్క నాటాలి

▸▸| పాఠశాలల్లో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం

**టీ మీడియా,సెప్టెంబర్19,సింగరేణి(కారేపల్లి):**
అమ్మపై ఉన్న ప్రేమను పచ్చని మొక్క రూపంలో చాటడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు శనివారం సింగరేణి మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో 'ఏక్ పెడ్ మా కే నామ్'(అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమాన్ని ప్రారంభించారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ),ఎంపీడీవో బి.పద్మ,ఎంఈవో దుగ్గిరాల జయరాజు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు మొక్కలను అందజేసి వారితో నాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి,అది పెరిగి పెద్దదయ్యే వరకు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.అమ్మపై ఉన్న ప్రేమకు మొక్కను ప్రతీకగా నిలపడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వాములను చేయడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని,వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించాలని తెలిపారు.నేడు నాటిన మొక్కలే రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థి దశ నుంచే ప్రకృతి,పర్యావరణంపై ప్రేమను పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాలను పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.ప్రతి విద్యార్థి నాటిన మొక్కను తన కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షిస్తే కార్యక్రమ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు,ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ టోనీ

▸▸| మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ

▸▸| నాణ్యత,మెనూ,వంటశాల పరిశుభ్రత పరిశీలన

**టీ మీడియా,సెప్టెంబర్19,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) శనివారం తనిఖీ చేశారు.విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాణ్యత,మెనూ అమలు,వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.భోజనం చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లిన సర్పంచ్ టోనీ వారికి అందుతున్న ఆహారం గురించి ఆరా తీశారు.రోజువారీ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా,భోజనం రుచిగా ఉంటుందా,సరిపడా వడ్డిస్తున్నారా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల మధ్య కూర్చొని వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.వంటశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహార పదార్థాల తయారీలో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం,విద్య రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని,పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బీ.నెహ్రూ,ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాకు ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

▸▸| ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలి

▸▸| గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

**టీ మీడియా,సెప్టెంబర్19,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం కేంద్రంగా ఐటీడీఏ లేకపోవడంతో జిల్లాలోని గిరిజనులకు ఐటీడీఏ ద్వారా అమలయ్యే పథకాలు,ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధి,సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లాకు ప్రత్యేకంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కారేపల్లిలోని భాగం రామ నరసయ్య భవన్‌లో శనివారం తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ విస్తృత సమావేశం మండల అధ్యక్షుడు అజ్మీరా శోభన్ నాయక్ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి భూక్యా వీరభద్రం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గిరిజన ప్రాంతాల్లో విద్య,వైద్యం తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి,ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజనులకు మరింత చేరువ చేసేందుకు ఐటీడీఏ ఏర్పాటు ఎంతో అవసరమన్నారు.ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయడంతో పాటు కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు.అటవీ హక్కు పత్రాల పంపిణీ,పోడు భూములకు విద్యుత్ కనెక్షన్లు,గిరిజన ప్రాంతాల్లో విద్య,వైద్య సదుపాయాల మెరుగుదల తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సమస్యలపై ఇప్పటికే ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసి వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గిరిజనుల సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటాలే మార్గమని పేర్కొన్నారు.గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ,ఉద్యమ వ్యూహాలపై హైదరాబాద్‌లో అక్టోబర్ 10,11 తేదీల్లో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభల్లో చర్చించనున్నట్లు వీరభద్రం తెలిపారు.రాష్ట్ర మహాసభలను గిరిజన సమస్యల పరిష్కార వేదికగా మలచనున్నట్లు పేర్కొంటూ వాటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల ప్రచార పోస్టర్‌ను కారేపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ ఆవిష్కరించారు.సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి,ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ నాయక్,నాయకులు మాలోత్ బాలు,బానోత్ శ్రీనివాస్,భూక్యా రాంబాబు,భూక్యా రమేష్,అజ్మీరా శ్రీను,బానోత్ కిషన్,ధర్మసోత్ సూర్య,భూక్యా పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలపైరు మండలానికి కె టి ఆర్

**టీ మీడియా, సెప్టెంబర్ 19, పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామశీలో రైతులు కరెంటు కోతలపై గత వారం కింద సుబ్ స్టేషన్ ముందు ధర్నా చేయడం పై స్పందించి గ్రామానికీ వచ్చిన బి ఆర్ ఎస్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గుమ్మడం గ్రామ రైతులను పరిసరప్రాంత రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకొని గుమ్మడం సబ్ స్టేషన్ ముందు ధర్నా చేశారు అలాగే పెబ్బెర్లోని కొల్లాపూర్ కమాన్ నుంచి నడచి వస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు స్తానిక సుభాష్ చౌక్ వద్ద మాట్లాడుతూ రైతులకు కరెంట్ కోతలు లేకుండా చూడాలని పంట వేసిన ప్రతి ఒక్క ఎకరాకు నీరు ఇవ్వాలని ఒక ఎకరా పంట చేలు ఎండకూడదని డిమాండ్ చేశారు సిఎం రేవంత్ రెడ్డికి నీటి వాట వాడకంపై సోయ్ లేదని అన్నారు అతి స్వల్ప నీటి వాట వాడిన సిఎం అని నీటి వాటాలో పాలమూరు బిడ్డ సి ఎం రైతుల నోట్లో మట్టి కొట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ లు పట్టణ మండల బీ అర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# కోదాడ మెగా జాబ్‌మేళా



● సత్తా చాటిన యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**టి మీడియా, సెప్టెంబర్ 19, ఖమ్మం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోదాడలో నిర్వహించిన మెగా జాబ్‌మేళ 2026లో భాగంగా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 73 ఉద్యోగాలను సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ ఉద్యోగ మేళలో 340 పైచిలుకు కంపెనీలు పాల్గొనగా ఖమ్మం జిల్లా నుండి తమ విద్యార్థులు వివిధ హోదాలలో ఉద్యోగాలు సాధించి జిల్లా ప్రతిష్టను పెంచారని కృష్ణ అభిప్రాయపడ్డారు. గూగుల్, విప్రో, ఫాక్స్‌ఖాన్, ఐసిఐసిఐ బ్యాంక్, కోటక్ మహేంద్రబ్యాంక్‌లతో పాటు ఐటి, ఫార్మా, కన్స్ట్రక్షన్ వంటి వివిధ రంగాలకు చెందిన వందలాది కంపెనీలు ఉద్యోగ మేళాలో పాల్గొనగా తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం కేవలం తమ కళాశాలకే కాకుండా ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. తెలంగాణా రాష్ట్రప్రభుత్వంతో పాటు తెలంగాణా రైజింగ్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణా (డి.ఈ.ఈ.టి), టాస్క్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (యస్.సి.సి.యల్) సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్‌మేళా 2026 కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేంధర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాదరావు, ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎం.ఎల్.ఏ. పద్మావతి రెడ్డి పాల్గొని ఎంపికైన విద్యార్థులకు స్వయంగా నియామక పత్రాలను అందించినట్లు కళాశాల వైస్–ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. మెగా జాబ్‌మేళా 2026కు తమ కళాశాలకు చెందిన చివరి సంవత్సరం సి.యస్.ఈ., ఈ.సి.ఈ, ఈ.ఈ.ఈ. విద్యార్థులు పాల్గొనగా తమ కళాశాలలో అందించిన నిరంతర ట్రైనింగ్స్ ఉపయోగపడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రాజ్‌కుమార్ తెలిపారు. కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ వంటి వివిధ ఆధునిక, సాంకేతిక శిక్షణ ద్వారా ఈ ఘనత సాధించినట్లు, ఇటువంటి శిక్షణలు రానున్న రోజులలో మరింతగా అందించి బహుళజాతి సంస్థలకు ఎంపికయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా॥ యన్. సవిత, డా॥ జి. ప్రభాకర్, కె. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనం





● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , సిపి

**టి మీడియా, సెప్టెంబర్ 19, ఖమ్మం:**

గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ––నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి, అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు.భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, .అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో' 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమం

● బహిరంగ ప్రదేశాల్లో ప్రత్యేక శుభ్రత పనులు

**టీ మీడియా,సెప్టెంబర్ 19,అశ్వాపురం:**

సెప్టెంబర్ పదిహేడు నుంచి అక్టోబర్ రెండు వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమంలో భాగంగా శనివారం అశ్వాపురం గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. అశ్వాపురం పంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ సిబ్బంది బహిరంగ ప్రదేశాలు శుభ్రత పనులు నిర్వహించారు. పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి ఆయా ప్రాంతాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు సదర్ లాల్ మాట్లాడుతూ.. గ్రామంలో నిరంతరం శుభ్రతను పాటించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బహిరంగ



ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని, తడి–పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత కార్యక్రమాలు విజయవంతమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ రావు పంచాయతీ కార్యదర్శి యాకూబ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వినయ్ ఆత్మహత్య కేసులోనిందితుల అరెస్ట్

**టీ మీడియా సెప్టెంబర్ 19 ముదిగొండ:**

మండల కేంద్రంలో గత వారం (ఈ నెల 11వ తేదీన) నూకల నాగేశ్వర్ రావు, షేక్ అజీజ్ ల వేధింపులు భరించలేక మెట్టెల వినయ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనలో పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను పాండిచేరిలో అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారిని జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు.పోలీసుల కథనం ప్రకారం... వినయ్ ఆత్మహత్యకు కారణమైన నిందితులు పోలీసులకు దొరకకుండా తమిళనాడుకు పారిపోయారు. ఈ క్రమంలో ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో సిబ్బందితో రెండు ప్రత్యేక బృందాలను (టీమ్స్) ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుల ఆచూకీ కోసం తీవ్రంగా గాలించిన పోలీసులు, చివరకు నిన్న వారిని పాండిచేరిలో పట్టుకున్నారు.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ముదిగొండ ఎస్సై అశోక్, ఏఎస్సై ఖాళీక్, హెడ్ కానిస్టేబుల్ , వెంకన్న, కానిస్టేబుళ్లు, లక్ష్మణ్, కిషోర్ లను ఏసీపీ తిరుపతి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



● మంత్రి పొంగులేటి చొరవతో మంజూరు..

**టి మీడియా, సెప్టెంబర్ 19, నేలకొండపల్లి:**

పేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా సహాయం అందిస్తోందని తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం నేలకొండపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 136 మంది లబ్ధిదారులకు మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్యం చేయించుకున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పేదల వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని దయాకర్‌రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి మండలంలో త్వరలోనే ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ పంటలు సాగు చేపట్టిన రైతులకు ఇబ్బందులు కలగకుండా పాలేరు రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే మంత్రి పొంగులేటి లక్ష్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో..లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి వెంకన్న, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లైంగికదాడికి గురైన బాలిక



● సాక్ష్యం చెప్పొద్దంటూ బెదిరింపులు

**టి మీడియా, సెప్టెంబర్ 19,ఖమ్మం:**

జిల్లాలో లైంగికదాడికి గురైన బాలిక నిమ్స్ లో చికత్స పొందుతుండగా, నిందితుడి కుటుంబసభ్యులు బెదిరింపులకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. జూన్ 6న లైంగికదాడికి గురై తీవ్రగాయాలతో బాధపడుతున్న బాలికను నిమ్స్‌లో చేర్పించగా, 3 నెలలుగా అక్కడే చికిత్స పొందుతున్నది.ఈ ఘటనపై ఖమ్మం టూటౌన్ ఠాణాలో నిందితుడు మహ్మద్‌గౌస్(49)పై పోక్సోతో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఈ నెల 16న బాలిక కోర్టులో సాక్ష్యం చెప్పాల్సి ఉండగా, అనారోగ్య కారణాలతో హాజరుకాలేదు.ఈ నెల 16న సాయంత్రం ముగ్గురు గుర్తుతెలియని మహిళలు బాలిక ఉన్న వార్డుకొచ్చి మహ్మద్‌గౌస్‌కు వ్యతిరేకంగా కోర్టులో సాక్ష్యం చెప్పొద్దని బెదిరించారు. బాలిక తల్లిదండ్రులు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బెదిరింపులకు పాల్పడింది గౌస్ కుమార్తెలు మహ్మ ద్ ఆస్మా, మహ్మద్ ఆఫ్రిన్‌తోపాటు అతని కోడలుగా గుర్తించి, కేసు నమోదు చేశారు.

# జూరాల ప్రాజెక్టుపై ధర్నా



**టీ మీడియా,సెప్టెంబర్19, జూరాల :**

ఎడమ కాల్వ నుంచి నీటి విడుదల చేయాలని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుపై శనివారం ఉదయం భారతీయ జనతా పార్టీ రాస్తారోకోన్ను చేపట్టింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల శాఖ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు నిల్వ ఉన్న ప్రస్తుత ఖరీఫ్లో కనీసం వారబంది పై సైతం ఆయకట్టు కింద పంటలను పంటలకు నీటిని విడుదల చేయకపోవడం విడ్డూరమన్నారు. ఆత్మకూరు మండలం పరిధిలో జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమకాల కింద మొదటి ఆయకట్టుకు సాగునీరు సమక సమకూర్చకపోవడం జూరాల ప్రాజెక్టు చరిత్రలోనే మొదటిసారి అని పేర్కొన్నారు. ప్రస్తుత ఖరీఫ్లో పంటలను కాపాడే బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే నన్నారు. ఇప్పటికే సాగునీరు లేక సాగు చేసిన వరి పంట ఎండుతోందని వివరించారు. హెచ్చరిస్తున్నామన్నారు. మూడు గంటలకు పైగా కొనసాగిన రాస్తారోలు కోలో ఆత్మకూరు మండలం పరిధిలోని అన్ని గ్రామాల చెందిన రైతులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రాజెక్టుపై వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించి ప్రయాణికులు అవస్థలు పడ్డారు. వెంటనే సమస్యను ఉన్నతాధికారులకు వివరించి నీటి విడుదలకు చర్యలు తీసుకుంటామని సంబంధిత ఏఇ వంశీకృష్ణ హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి కొండయ్య అశ్విన్ కుమార్ విష్ణువర్ధన్ రెడ్డి మెర్వ రాజు ఆంజనేయులుమంగ లావణ్యఆనంద్ మాసన్న, సంజీవ్ అశోక్, భూపాల్, మల్లారెడ్డిఎల్లన్న ,రేజింతల శ్రీనివాసులు, మల్లేష్ రాఘవేంద్ర.